# G20 Sherpas’ Meeting on 15-16 September 2021

September 17, 2021

# 2021 సెప్టెంబర్ 15-16 తేదీల్లో జీ20 షెర్పాల భేటీ

సెప్టెంబర్ 17, 2021

1. కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ, టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి అదేవిధంగా భారత్ తరఫున జీ20 షెర్పాగా వ్యవహరిస్తున్న శ్రీ పియూష్ గోయల్, 2021 సెప్టెంబర్ 15-16 తేదీల్లో వర్చువల్ పద్ధతిలో నిర్వహించిన జీ20 షెర్పాల రెండు రోజుల సమావేశంలో పాల్గొన్నారు. భారత్ తరఫున జీ20 షెర్పాగా నియమితులైన తర్వాత శ్రీ పియూష్ గోయల్ జీ20 సమావేశానికి హాజరు కావడం ఇదే మొదటిసారి.

2. ఈ సమావేశానికి ఇటలీ తరఫున జీ20 షెర్పాగా వ్యవహరిస్తున్న అంబాసిడర్ లూయిగీ మాటియెలో అధ్యక్షత వహించారు, జీ20 కుటుంబంలోకి శ్రీ పియూష్ గోయల్‌కు ఆయన సాదర స్వాగతం పలికారు.

3. ముసాయిదా రోమ్ తీర్మానంపై చర్చించడం అలాగే అభిప్రాయాలను పంచుకోవడం అజెండాగా ఈ సమావేశం జరిగింది. 2021 అక్టోబర్ 30-31 తేదీల్లో జరగనున్న జీ20 దేశాధినేతల రోమ్ సదస్సులో ఈ తీర్మానాన్ని ఆమోదించనున్నారు. ఆరోగ్యం మరియు కోవిడ్-19 మహమ్మారి నుంచి కోలుకోవడం, సుస్థిర అభివృద్ధి, పర్యావరణం, వాతావరణం మరియు ఇంధనం, లింగ సమానత్వం, విద్య, కార్మికులు, ఉపాధి, పర్యాటకం, సంస్కృతి మరియు డిజిటల్ ఎకానమీ అనేవి ఈ తీర్మానం యొక్క ప్రధాన థీమ్‌లు.

4. ఈ ఏడాది జీ20కి అధ్యక్షత వహిస్తున్న ఇటలీ నాయకత్వానికి అలాగే దేశాధినేతలు చర్చించే విధంగా విస్తృత స్థాయి థీమ్‌లతో కూడిన పటిష్టమైన తీర్మాన పత్రాన్ని రూపొందించడంలో తన ప్రయత్నాలకు గాను షెర్పా శ్రీ పియూష్ గోయల్ ఇటలీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఒక్కో థీమ్‌లోని అంశాలపై భారత్ యొక్క పురోగతిని తెలియజేస్తూ, దేశాధినేతలు ఒక అర్థవంతమైన మరియు సమతుల్యమైన ప్రకటనను విడుదల చేసేందుకు సంప్రదింపులు జరపడంలో భారత్ నిర్మాణాత్మక పాత్రను పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.

**న్యూఢిల్లీ**

**సెప్టెంబర్ 17, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.